ఈ సృష్టిలో ప్రతి ఒక్కటీ భగవంతుడు ఇచ్చిందే..

బ్రహ్మశ్రీ పసర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ

ప్రవచనాలు చేస్తున్న పసర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ

బాన్సువాడ, ఆగస్టు 31 : ఈ సృష్టిలో ప్రతి ఒక్కటీ భగవంతుడు ఇచ్చిందే నని బ్రహ్మశ్రీ పసర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ అన్నారు. బాన్సువాడ లోని అయ్యప్ప ఆలయంలో శ్రావణమాస చివరి శనివారం సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బంగారయ్య శర్మ ధర్మం తప్పితే అనే అంశంపై భక్తులకు వివరించారు. ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుందని అన్నారు. కార్యక్రమంలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్, అయ్యప్ప గురుస్వామి శంకర్ గుప్తా, కమిటీ అధ్యక్షుడు విఠల్ రెడ్డి, ప్రోగ్రాం ఇన్‌చార్జి మల్లికార్జున్, అన్నదాత కౌన్సిలర్ కాసుల రోహిత్, పురాణ వేత్త దత్తు మహరాజ్, జపాల చంద్రశేఖర్ శర్మ, పాండురంగ శర్మ, పురుషోత్తమ శర్మ, శ్యాం పంతులు, భక్తులు పాల్గొన్నారు.

చెరువులో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

కామారెడ్డి, ఆగస్టు 31 : కామారెడ్డి పెద్ద చెరువులో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. సుమారు 35 నుంచి 40 ఏండ్ల మధ్య ఉన్న వ్యక్తి రెండు, మూడు రోజుల కిందట నీటిలో పడిపోయి ఉండవచ్చన్నారు. బ్లూ కలర్ ప్యాంట్, గ్రీన్ మిడ్స్ ఫుల్ హ్యాండ్ షర్ట్, చెప్పులు గట్టుమీద ఉన్నాయని తెలిపారు. ఇతని ఆన వాళ్లు గుర్తుపట్టిన వారు కామారెడ్డి పట్టణ పోలీసు స్టేషన్‌ను లేదా 87126 86145, 8712666242 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

మొబైల్ ఫోన్ అందజేత

మాచారెడ్డి, ఆగస్టు 31 : రామారెడ్డి మండలంలోని స్కూల్ తండాకు చెందిన సలావత్ రాజు ఇటీవల ఫోన్ పోగొట్టుకున్నాడు. వెంటనే మాచారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై అనిల్ సీఈఐఆర్ ద్వారా ట్రేస్ చేసి మొబైల్ ఫోన్‌ను బాధితుడికి పోలీస్ స్టేషన్‌లో శనివారం అందజేశారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నవారు ఆందోళన చెందకుండా వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

అడ్మిషన్ల గడువు పొడిగింపు

కామారెడ్డి, ఆగస్టు 31 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాల యంలో వివిధ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాల కోసం గడువును ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించినట్లు కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకొని తర్వాత ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసు కొని బీఆర్ అంబేద్కర్ ఓయూ అభ్యసన కేంద్రానికి వెళ్లి వెరిఫికేషన్ పూర్తి చేసి, ఫీజును చెల్లించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు కార్యాలయ పనివే ళలో సందర్శించాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

పండుగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

లింగంపేటలో మాట్లాడుతున్న ఎల్లారెడ్డి సీఐ రవీందర్‌నాయక్

గాంధారిలో మాట్లాడుతున్న ఎస్సై ఆంజనేయులు

లింగంపేట/గాంధారి, ఆగస్టు 31: వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎల్లారెడ్డి సీఐ రవీందర్‌నాయక్ సూచించారు. మండల కేంద్రంలోని జీఎన్ ఆర్ గార్డెన్‌లో శనివారం నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వినాయక మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదన్నారు. మండపాల వద్ద అవాంఛనీయ ఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మండపాల నిర్వాహకులు వివరాలను పోలీసులకు అందించాలని సూచించారు. అల్లర్లు సృష్టించాలని ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో తహసీల్దార్ నరేందర్, ఎస్సై అరుణ్‌కుమార్, ఎంపీడీవో నరే, వినాయక మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

గాంధారిలోని హరాలే గార్డెన్‌లో వినాయక మండపాల నిర్వాహకులతో ఎస్సై ఆంజనేయులు శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మండపాల వద్ద పేకాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిమజ్జన సమయంలో చెరువులు, కుంటల వద్ద జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ సతీశ్‌రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, మండలాల నిర్వాహకులు పాల్గొన్నారు.

అనుమతి తీసుకోవాలి..

రామారెడ్డి/మాచారెడ్డి, ఆగస్టు 31: వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వారు పోలీసుల నుంచి అనుమతి తీసుకోవాలని సదాశివనగర్ ఎస్సై రంజిత్, మాచారెడ్డి ఎస్సై అనిల్ వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. సెప్టెంబర్ 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు. మండపాల వద్ద డీజేలు పెట్టొద్దని తెలిపారు. కరెంట్ కనెక్షన్ కోసం విద్యుత్ శాఖలో డీడీలు చెల్లించాల్సి ఉంటుందని, రోడ్లను బ్లాక్ చేయవద్దని, ఫైర్‌సేఫ్టీ పాటించాలని తెలిపారు. రాత్రి పది దాటిన తర్వాత స్పీకర్లను బంద్ చేయాలని తెలిపారు.

ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షిని మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి మర్యాపూర్వకంగా కలిశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారుగా బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు.

– బాన్సువాడ, ఆగస్టు 31

కామారెడ్డిలో పారిశుద్ధ్య సమస్య రాకుండా రెండు ట్రాక్టర్లను ప్రారంభిస్తున్న ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్

– కామారెడ్డి, ఆగస్టు 31

4న ఉమ్మడి జిల్లా ఖోఖో పోటీలు

కామారెడ్డి, ఆగస్టు 31 : ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి సబ్‌జూనియర్ బాయ్స్, గర్ల్స్ ఖోఖో పోటీలను ఈనెల 4వ తేదీన నిర్వహించనున్నట్లు ఉమ్మడి జిల్లా ఖోఖో జనరల్ సెక్రటరీ అతిహుల్లా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తమ వెంట ఒరిజినల్ ఆధార్ కార్డు, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలను తీసుకొరావాలని సూచించారు. టోర్నమెంట్‌లో పాల్గొనే వారు 2వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నిజామాబాద్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ నిర్వహణ కార్యదర్శి నాగేశ్వర్ రావు 8555996271, 7396541233, 9676269988 ఫోన్ నంబర్లకు సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు.

స్వచ్ఛ పక్వాడా ప్రతిజ్ఞ

బీబీపేట్, ఆగస్టు 31 : మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ పక్వాడా కార్యక్రమంలో భాగంగా శనివారం విద్యార్థినులు, ఉపాధ్యాయులు కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు స్వచ్ఛ పక్వాడాపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థినులు

ఓటరు జాబితాను పకడ్బందీగా తయారు చేయాలి

బీబీపేట్, ఆగస్టు 31: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ఓటరు లిస్ట్‌ను పంచాయతీ కార్యదర్శులు, బీఎల్వోలు పకడ్బందీగా తయారు చేయాలని డీపీవో శ్రీనివాస్‌రావు, డీఎల్‌పీవో శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయా గ్రామాల ఓటరు జాబితాలను శనివారం పరిశీలించారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాన కల్పించాలన్నారు. ప్రతి రోజూ పారిశుద్ధ్య పనులు నిర్వహించాలన్నారు. గ్రామంలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్, ఎంపీవో కృష్ణ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాలు

కామారెడ్డి, ఆగస్టు 31 : కామారెడ్డి జిల్లాలో అత్యధికంగా నస్రుల్లాబాద్‌లో 138 మి.మీ, బాన్సువాడలో 60 మి.మీ, నిజాంసాగర్‌లో 48 మి.మీ, పిట్లంలో 28.8 మి.మీ, గాంధారిలో 20.3 మి.మీ, భిక్కనూర్‌లో 17 మి.మీ, తాడ్వాయిలో 16 మి.మీ, పెద్దకొడప్‌గల్‌లో 11.8 మి.మీ, బిచ్కుందలో 10.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కామారెడ్డి, ఆగస్టు 31 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని దేవునిపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జోహా ముజీబ్ అన్నారు. కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో శనివారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. వృద్ధులు, మహిళలకు పరీక్షలు నిర్వహించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ దివ్య, నిరంజన్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 30 యాక్ట్ అమలు

కామారెడ్డి, ఆగస్టు 31 : జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని ఎస్పీ సింధూశర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా ఈ నెల 1 నుంచి 30వ తేదీ వరకు 30 యాక్ట్, పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉన్నందున సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించేందుకు స్థానిక పోలీసు స్టేషన్‌లో అనుమతి తీసుకోవాలని సూచించారు.

వివరాలు నమోదు

రాజంపేట్, ఆగస్టు 31 : మండలంలోని కొండాపూర్ ఉన్న రైతువేదికలో మండల వ్యవసాయాధికారి సునీత రాణి ఆధ్వర్యంలో శనివారం రైతులు కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేశారు. కార్యక్రమంలో కొండాపూర్, ఆర్గొండ, తలమడ్ల ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

వివరాలు నమోదు చేసుకుంటున్న అధికారులు

తెలంగాణ తిరుమల తిరుపతిలో ఎమ్మెల్యే పూజలు

నస్రుల్లాబాద్, ఆగస్టు 31 : బీర్కూర్ తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారిని శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

అంగన్‌వాడీ ఆయాకు మెమో జారీ

నస్రుల్లాబాద్, ఆగస్టు 31 : బీర్కూర్‌లోని 1వ అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులు, తల్లులు, గర్భిణుల పట్ల వ్యవహరిచిన తీరుపై చిన్నారుల తల్లిదండ్రులు శుక్రవారం నిరసన చేపట్టి సూపర్‌వైజర్‌కు వినతిపత్రం అందజేశారు. శనివారం ఇన్‌చార్జి సీడీపీవో సౌభాగ్య అంగన్‌వాడీ కేంద్రంలో విచారణ చేపట్టి మెమో జారీ చేసినట్లు తెలిపారు. ఆమె వెంట సూపర్‌వైజర్ సుమలత ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

బాన్సువాడ, ఆగస్టు 31 : బాన్సువాడ పట్టణానికి చెందిన బీసీ విద్యార్థి సంఘం నాయకుడు ప్రవీణ్‌గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి ఏనుగు రవీందర్‌రెడ్డి వర్గం నాయకులు శనివారం పరామర్శించి రూ.11 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ పాత బాలకృష్ణ, యూనుస్, అక్బర్, సుదర్శన్‌గౌడ్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్‌పర్సన్‌గా రజితారెడ్డి

ఎల్లారెడ్డి/లింగంపేట, ఆగస్టు 31: ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా మారెడ్డి రజితారెడ్డి, లింగంపేటకు చెందిన జొన్నల రాజును వైస్ చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. దీంతో పలువురు కాంగ్రెస్ నాయకులు చైర్‌పర్సన్‌ను హైదరాబాద్‌లో శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. లింగంపేట మండలానికి చెందిన గుగ్లోత్ లక్ష్మణ్ (జగదాంబ తండా), ఎంబరి లక్ష్మీనారాయణ (బాణాపూర్), పూల్‌సింగ్ (శెట్పల్లి తండా), పోశబోయిన గోపాల్ (అయ్యపల్లి) డైరెక్టర్లుగా నియమితులయ్యారు. మార్కెట్ కమిటీలో అవకాశం కల్పించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావును చైర్‌పర్సన్ రజితారెడ్డి శనివారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

గాంధారి ఏఎంసీ చైర్మన్‌గా పరమేశ్..

గాంధారి, ఆగస్టు 31: గాంధారి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బండారి పరమేశ్, వైస్ చైర్మన్‌గా ఆకుల లక్ష్మణ్‌ను ప్రభుత్వం నియమించింది. పాలకవర్గ సభ్యులుగా సంగని బాబా, కాయితి సాయిలు, దూదేకుల రైమద్, ఎడ్ల భాస్కర్, షేక్ అబ్బూ, గైని సాయిలు, రమావత్ బిల్‌సింగ్, గంద్యాటం అనిత, బామన్ అనంత్‌రావు, కెతావత్ పరశురాం, బస్సీ దశరథ్, తాటి సురేశ్ నియమితులయ్యారు.

భగవద్గీత పుస్తకాల పంపిణీ

లింగంపేట, ఆగస్టు 31: మండలంలోని కొండాపూర్ గ్రామం లో శనివారం భగవద్గీ త పుస్తకాలు పంపిణీ చేసినట్లు బానోత్ నరేశ్ తెలిపారు. శ్రావణ మాస చివరి శనివారం సందర్భంగా గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. నాగరాజు పంతులు, రవి, గంగాగౌడ్, కాశీరాం, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన ప్రైవేటు విత్తన కంపెనీల ఆధిపత్యం

బిచ్కుంద, ఆగస్టు 31: రాష్ట్రంలోప్రైవేటు విత్తన కంపెనీల ఆధిపత్యం బాగా పెరిగిందని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సంకెట అన్వేష్‌రెడ్డి అన్నారు. బిచ్కుందలోని రైతువేదికలో విత్తనాల డీలర్లు, వ్యవసాయ, విత్తనాభివృద్ధి సంస్థ అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల నుంచి అభిప్రాయాలను సేకరించేందుకు సమావేశాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ తయారు చేసిన విత్తనాలనే రైతులు వాడాలని సూచించారు. జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్, టీజీ సీడ్స్ మేనేజర్లు సంధ్యారాణి, ఆదినారాయణరెడ్డి, వినయ్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఏవో రాజలింగం, సొసైటీ చైర్మన్ నాల్చర్ బాలాజీ, కిసాన్ సెల్ అధ్యక్షుడు సాయిని అశోక్ పాల్గొన్నారు.

మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

జూనియర్ సివిల్ జడ్జి నిహారికా గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి నిహారికా గౌడ్

ఎల్లారెడ్డి, ఆగస్టు 31: మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎల్లారెడ్డి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి నిహారికా గౌడ్ అన్నారు. మండలంలోని మీసంపల్లి గ్రామ రైతు వేదికలో జిల్లా సఖీ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. స్త్రీలు కుటుంబ సభ్యుల నుంచి ఎదుర్కొంటున్న శారీరక, మానసిక హింసలను గృహహింస అంటారని తెలిపారు. గృహహింసకు గురైతే నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇటీవల మహిళలు, యువతులపై దాడులు జరుగుతున్నాయని, దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన శిక్షలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు, యువతులు వ్యక్తిగత గౌరవానికి భంగం కలగకుండా చూసుకోవాలన్నారు. సమస్యలు వచ్చిన సమయంలో ఫిర్యాదు చేసి న్యాయం పొందాలని సూచించారు. బాల్య వివాహాలు చేయడం నేరమని, అలాచేస్తే చట్టపరంగా కఠిన శిక్షలు పడుతాయని తెలిపారు. సమావేశంలో ఎల్లారెడ్డి సీఐ రవీందర్‌నాయక్, సీడీపీవో సరిత, సఖీ కేంద్రం అడ్మినిస్ట్రేటర్ భారతి, ఏపీడీ మురళీకృష్ణ, ఏపీఎం ప్రసన్నారాణి, ఎస్సై మహేశ్, ఐసీపీఎస్ పీవో సంతోష్, చైల్డ్‌లైన్ కో-ఆర్డినేటర్ స్వరూప, సఖీ లీగల్ కౌన్సెలర్ నవీన్, సఖీ సైకో కౌన్సెలర్ కవిత, పద్మపాణి సఖీ సపోర్టు ఏజెన్సీ మేనేజర్ అరుణిమతోపాటు మహిళా సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఐకేపీ అధికారులు

పశువుల కొనుగోలుపై అవగాహన

రామారెడ్డి, ఆగస్టు 31: సదాశివనగర్ మండలంలోని ఉత్తనూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులకు గొర్రెలు, గేదెలు, కోళ్ల కొనుగోలు తదితర అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. బ్యాంకులు రుణాలను అందజేస్తున్నాయని తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీపీఎం రమేశ్‌బాబు, ఏపీఎం రాజిరెడ్డి, తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉత్తనూరు శాఖ మేనేజర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆగ్రో ఇండస్ట్రీ ఏర్పాటుకు శంకుస్థాపన

రామారెడ్డి, ఆగస్టు 31: సదాశివనగర్ మండలంలోని లింగంపల్లిగ్రామంలో ఆగ్రో ఇండస్ట్రీ ఏర్పాటుకు కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌తో కలిసి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో టీఎస్ఐఐసీ ఇండస్ట్రియల్ జోన్ పరిధిలో వివేక్ బయో ప్రొడక్ట్స్ కంపెనీకి శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. ఇక్కడ ఏర్పాటు చేస్తున్న కంపెనీతో 250మంది యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీ సురేశ్ షెట్కార్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూజ చేస్తున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

మెంగారంలో రెండో రోజూ కొనసాగిన వైద్యశిబిరం

లింగంపేట, ఆగస్టు 31: మండలంలోని మెంగారం గ్రామంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరం శనివారం రెండో రోజూ కొనసాగింది. మొత్తం 45మందిని పరీక్షించినట్లు మండల వైద్యాధికారిణి హిమబిందు తెలిపారు. వారిలో నలుగురు జ్వరంతో బాధపడుతున్నారని తెలిపారు. డీఎంవో కార్యాలయ సిబ్బంది ఠాగూర్, రాంరెడ్డి, సూపర్‌వైజర్లు యాదగిరి, ఫరీదాబేగం, వైద్య సిబ్బంది లక్ష్మణ్, రాజమణి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

నిజాంసాగర్, ఆగస్టు 31: మండలంలోని అచ్చంపేట పాఠశాల విద్యార్థులకు శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ రోహిత్‌కుమార్, వెంకట్‌నారాయణ, వైద్య సిబ్బంది విద్యార్థులను పరీక్షించారు. హెచ్ఎం వెంకట్రాంరెడ్డి, ఉపాధ్యాయులు జోసఫ్, సంతోష్‌కుమార్, సమత తదితరులు పాల్గొన్నారు.

గోకుల్ తండాలో మెడికల్ ఆఫీసర్ పర్యటన

రామారెడ్డి, ఆగస్టు 31: మండలంలోని గోకుల్‌తండాలో రామారెడ్డి మెడికల్ ఆఫీసర్ సురేశ్ శనివారం పర్యటించారు. ఇటీవల డెంగ్యూ సోకి కోలుకున్న వారిని పరామర్శించారు. శుభ్రత పాటించాలని గ్రామస్తులకు సూచించారు. ఆయనవెంట పంచాయతీ కార్యదర్శి స్రవంతి, సూపర్‌వైజర్ జానకమ్మ, ఏఎన్ఎం శోభ తదితరులు ఉన్నారు.

మాగి గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో

నిజాంసాగర్, ఆగస్టు 31: మండలంలోని మాగి గ్రామాన్ని ఎంపీడీవో గంగాధర్ శనివారం సందర్శించారు. గ్రామ పంచాయతీలో ఓటరు లిస్టును పరిశీలించారు. పోలింగ్ బూత్, పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు.

చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

నాగిరెడ్డిపేట, ఆగస్టు 31: జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగిన వృద్ధుడు చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన మండలంలోని పోచారం గ్రామంలో చోటు చేసుకున్నది. ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పోచారం గ్రామానికి చెందిన కుర్మ హన్మయ్య(77) కొడుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో మానసికంగా కృంగిపోయిన హన్మయ్య.. జీవితంపై విరక్తి చెంది ఆగస్టు 29న రాత్రి పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం మెదక్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మరణించాడని ఎస్సై తెలిపారు. మృతుడి మనుమడు సాయిబాబా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్లు

ఎల్లారెడ్డి, ఆగస్టు 31: ఎల్లారెడ్డి బల్దియాలో ఐదుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **RAJU S/o. LATE SAILU** (Old Name) H.No. 11-1-1773, Kanteshwar, Nizamabad. Hence changed my name as **ANDHE RAJU H/o. ANDHE VARALAXMI** (New name)

ఎంట్రెన్స్ లేకున్నా B.Ed!

★**మేనేజ్‌మెంట్ సీట్...!** వాయిదాల్లో తక్కువ ఫీజు. సంప్రదించండి: JN B.Ed కాలేజీ, వేములవాడ. సెల్: 92469 32088.

NTK-0000

ADMISSIONS

★**Seats available in Engineering,** Medical & other Courses in Colleges of Hyderabad. Contact: 7799111873, 7799111874.

NT-333107-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రాథమిక చికిత్స కేంద్రాల తనిఖీ

ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న వైద్యాధికారి

నాగిరెడ్డిపేట, ఆగస్టు 31: నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని ఆర్ఎంపీ, పీఎంపీల ప్రథమ చికిత్సల కేంద్రాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సృజన్‌కుమార్, ఎంపీడీవో ప్రభాకర్ శనివారం తనిఖీ చేశారు. కేంద్రాలకు వచ్చే రోగులకు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని, ఇంజెక్షన్లు ఇవ్వొద్దని, సెలైన్ బాటిళ్లు పెట్టొద్దని సూచించారు. నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య ఉన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

లింగంపేట, ఆగస్టు 31: ఇంటితోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని డీఎల్పీవో సురేందర్ గ్రామస్తులకు సూచించారు. మండలంలోని నల్లమడుగు, నల్లమడుగు తండా, లింగంపల్లి గ్రామాల్లో ఆయన శనివారం పర్యటించారు. మురికి నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం లింగంపల్లి ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. అంగన్‌వాడీలో చిన్నారులకు పౌష్టికాహారం అందించాలన్నారు. మండలంలోని బాయంపల్లి గ్రామంలో చేపడుతున్న పారిశుద్ధ్